28న శ్రీనివాస రామానుజన్ గణిత ప్రతిభా పరీక్ష

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్

శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని తిరుపతిలోని విశ్వం సైనిక్ నవోదయ పోటీ పరీక్షల కేంద్రంవారి ఆధ్వర్యంలో విద్యార్థుల కోసం శ్రీనివాస రామానుజన్ "మ్యాథ్ మాటిక్స్ టాలెంట్ సెర్చ్ ఎగ్జామినేషన్" నిర్వహించనున్నట్లు నిర్వాహకులు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ గణిత ప్రతిభాపరీక్ష విద్యార్థులలో సృజనాత్మకతను వెలికితీయడం గణితంపై ఆసక్తిని పెంపొందించడం ప్రతిభావంతులైన విద్యార్థులను గుర్తించి ప్రోత్సహించడం ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ గణిత ప్రతిభాపరీక్షను ఈనెల 28న కొంగారెడ్డిపల్లిలోని నారాయణ పాఠశాలలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ పరీక్షకు 5 నుంచి 8వ తరగతి చదువుతున్న విద్యార్థులు అర్హులని పేర్కొన్నారు. ప్రతిభకనపరచిన విద్యార్థులకు తరగతులవారిగా ప్రథమ బహుమతి రూ.15వేలు, ద్వితీయ బహుమతి రూ.10వేలు, తృతీయ బహుమతి రూ.5వేలతోపాటు ప్రశంసాపత్రం అందజేయనున్నట్లు తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు ప్రసాద్ 80198 90440, 97012 34323 97015 51819, 91107 51965 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని కోరారు.

ఉపాధికి ఏదీ.. హామీ

- పేదల కడుపుగొట్టే ప్రయత్నం
- ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే కుట్ర
- అందులో భాగంగానే మార్పులు
- కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఎం పిలుపు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్

నిరుపేద కుటుంబాల జీవనం గడవడానికి ఊతమిస్తున్న ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసే కుట్ర చేస్తూ చట్టాన్ని నిర్వీర్యం చేసి పేదల పొట్టకొట్టొద్దుకు చూస్తోందని కేంద్రంలోని మోడీ ప్రభుత్వం. జాతీయ ఉపాధి హామీ చట్టం గ్రామీణ పేదలకు ఉపాధిని కల్పిస్తూ వారి కడుపు నింపాలనే ఉద్యేశంతో యుపిఏ -1 ప్రభుత్వంలో వామపక్షాలు పట్టుబట్టి మరీ ఈ చట్టాన్ని తీసుకొచ్చాయి. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని చట్టంగా మార్పు చేయడం జరిగింది. నాటి నుంచి నేటి వరకు గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేద ప్రజలకు పనులు కల్పిస్తూ వారి జీవనానికి కాస్త ఊతమిస్తూ వచ్చింది.

చిత్తూరు జిల్లాలో మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి చట్టం ద్వారా 4.43 లక్షల మందికి జాబ్ కార్డులు పొంది ఉన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో 2.10 జాబ్‌కార్డులు కలిగిన కుటుంబాలకు 87.47లక్షల పనిదినాలు ఈ చట్టం ద్వారా కల్పించబడ్డాయి. ఇందు కోసం రూ. 429.48 కోట్లు ఖర్చు చేయబడ్డాయి. ఇందులో కూలీలకు వేతనం కింద రూ.242.54 కోట్లు ఇవ్వడం జరిగింది.

అయితే ప్రస్తుత మోడీ ప్రభుత్వం పేదల కడుపునింపుతున్న జాతీయ గ్రామీణ ఉపాధిహామీ చట్టంలో మార్పులు తీసుకొచ్చి గ్రామీణ కూలీల పొట్టగొట్టేందుకు ప్రయత్నిస్తోంది. గాంధీ పేరు మార్చి వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవిక మిషన్ గ్రామీణ్ పేరును మార్చేసింది. చట్టంగా ఉన్న ఉపాధి హామీని పథకంగా మార్చి దాన్ని నిర్వీర్యం చేసే కుట్రను చేస్తోంది కేంద్ర ప్రభుత్వం. ఉపాధిహామీ చట్టం వామపక్షాల పోరాటాల ఫలితంగా 2005లో నాటి యూపిఏ -1 ప్రభుత్వం తీసుకొచ్చింది. గ్రామీణ ప్రాంతాల్లో చెరువుల సప్లైయ్ ఛానల్, ప్రభుత్వ భవనాలు, గ్రామీణ రోడ్ల పనులతోపాటు ప్రభుత్వం చేపట్టే పనులను యంత్రాలతో కాకుండా పూర్తిగా కూలీలతో చేయిస్తూ వారికి ఉపాధి కల్పించాలన్నదే ఈ చట్టం ముఖ్య ఉద్దేశం.

నేడు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి చట్టం పేరు మార్పు, నిబంధనల మార్పులతో గ్రామీణ ప్రాంత కూలీల కడుపునింపుతున్న ఈ చట్టాన్ని నీరుగార్చే ప్రయత్నం చేస్తోందని వామపక్ష పార్టీలు, రాజకీయ మేథావులు తీవ్రంగా విమర్శిస్తున్నారు. ఈ చట్టం ద్వారా చేపడుతున్న పనులకు కేంద్రం 90 శాతం నిధులను రాష్ట్రాలకు కేటాయిస్తోంది. ప్రస్తుతం తీసుకొచ్చిన మార్పులతో కేంద్రం 60శాతం, రాష్ట్రాలు 40 శాతం కేటాయించాల్సి ఉంటుంది. కేంద్ర ప్రభుత్వ వాట తగ్గించుకోవడంతో రాష్ట్రాలు నిధులు కేటాయించకుండా ఈ చట్టాన్ని నీరుగార్చి నిర్వీర్యం చేసే ప్రమాదముందని వామపక్ష పార్టీల నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో దేశవ్యాప్తంగా గ్రామీణ కూలీలకు అండగా నిలబడి నిరసనలు, పోరాటాలకు పిలుపునిస్తున్నాయి. వంద రోజుల పని దినాలను 120 రోజులకు పెంచాలి, జాబ్ కార్డులున్న ప్రతిఒక్కరికీ పని కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది.

కూలీల పొట్టగొట్టే ప్రయత్నం

మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం అమలును మరింత బలోపేతం చేయాలని ఓ వైపు రైతులు, వ్యవసాయ కూలీల సంఘాలు పోరాటం చేస్తున్నాయి. పని ప్రదేశాల్లో కూలీలకు అవసరమైన తాత్కాలిక షెడ్లు, పనిముట్లు, మహిళలకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని కోరుతుంటే కేంద్రంలోని బీజేపి ప్రభుత్వం చట్టంలో ఏకంగా మార్పులు తీసుకొచ్చి గ్రామీణ ప్రాంతాల్లోని కూలీల పొట్టగొట్టే ప్రయత్నం చేస్తోంది.

ఏటా తగ్గుతున్న సాగు

మామిడి, టమాటా, పండ్ల సాగు ఇతర ఉద్యానవన పంటలకు గిట్టుబాటు ధర లేదు. వ్యవసాయం చేయడం గిట్టుబాటు కావడం లేదు. సాగు పెట్టుబడులు కూడా అందని స్థితిలో ప్రస్తుతం రైతాంగం అల్లాడిపోతోంది. జిల్లాలో ప్రకృతి విపత్తులు, ఏనుగుల దాడులు, గిట్టుబాటు ధరలేకపోవడం వంటి పలు కారణాలతో వ్యవసాయ సాగు విస్తీర్ణం రోజురోజుకూ తగ్గుతోంది. అధికారిక లెక్కల మేరకు ఈఏడాది అంటే 2024-25లో రబీ సాగు 2,30,709 ఎకరాలు, ఖరీఫ్ సాగు 8,02,636 ఎకరాలు. ఈ ఏడాది ఖరీఫ్ రైతులు తీవ్రంగా నష్టపోయారు. పెట్టుబడి కూడారాని దయనీయ పరిస్థితి ఎదుర్కొవాల్సి వస్తోంది. ఏటా ఖరీఫ్ సాగు తగ్గుతోంది. ఇక మామిడి రైతుల పరిస్థితి చెప్పనక్కర్లేదు. ప్రభుత్వం ప్రకటించిన టన్ను మామిడికి రూ. 12వేల మద్దతు ధర కోసం రోడ్డెక్కాల్సిన పరిస్థితి. ప్రభుత్వం రూ.146 కోట్లు సబ్సిడీ రైతుల ఖాతాల్లో జమ చేసినప్పటికీ గుజ్జుపరిశ్రమలు టన్నుకు రూ.8వేలు చెల్లించకుండా మామిడి రైతును నిలువునా దోపిడీ చేస్తున్నాయి. దీనికి తోడు జిల్లాలో వ్యవసాయ పనులు అంతంతమాత్రమే. ఇలాంటి పరిస్థితుల్లో గ్రామీణ ప్రాంత రైతు కూలీలను ఆదుకుంటున్న ఉపాధి హామీ చట్టాన్ని సైతం నిర్వీర్యం చేస్తూ కేంద్రం తెస్తున్న మార్పులు, సవరణలు గ్రామీణప్రాంత కూలీలకు శాపంగా మారనుంది.

కలెక్టరేట్ ఎదుట సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా

మహాత్మ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసేలా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కుట్రలు చేస్తోందంటూ సిపిఎం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా చేయడం జరిగింది. ఉద్దేశపూర్వకంగా కేంద్రంలోని బిజెపి పేదలు, కూలీల కడుపుకొట్టేందుకు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పేరు మార్చడం వంటి చర్యలకు పూనుకుంటోందని సిపిఎం జిల్లా కన్వీనర్ వాడ గంగరాజు అన్నారు. మూడోసారి అధికారంలోకొచ్చాక బిజెపి తన నిజస్వరూపాన్ని చూపిస్తోందని, కార్మికచట్టాల్లో మార్పులు పేదల కోసం రూపొందించిన కార్మికుల హక్కులను హరించే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. నాయకులు ఓబులేశు, సురేంద్రన్, గిరిధర్ గుప్తా, హేమలత, తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న సిపిఎం నాయకులు

104 ఉద్యోగులను వేధిస్తున్న యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

కలెక్టరేట్ ఎదుట ధర్నా

యూనియన్ గౌరవాధ్యక్షుడు వాడ గంగరాజు డిమాండ్

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్

104 ఉద్యోగులు తమ న్యాయమైన సమస్యలు పరిష్కారం కోసం రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా మంగళవారం చిత్తూరు కలెక్టరేట్ వద్ద సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా చేయడం జరిగింది. అనంతరం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. 104 కాంట్రాక్ట్ ఉద్యోగులు యూనియన్ (సిఐటియు) గౌరవాధ్యక్షుడు వాడ గంగరాజు మాట్లాడుతూ జిల్లాలో ఉన్న 204 ఉద్యోగులను వేధిస్తున్న భవ్య యాజమాన్యంపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత మంత్రులు, ముఖ్యమంత్రి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అధికారంలోకి వస్తే 104 ఉద్యోగుల సమస్యలు పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చి ఇప్పటి వరకు అమలు చేయకపోవడం దారుణమన్నారు. కనీస వేతనాలు అమలు చేయాలని, క్యాజువల్స్ లీవులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్ష కార్యదర్శులు విట్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం నియోజకవర్గంలో భవ్య యాజమాన్యం 104 ఉద్యోగులపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ఇబ్బందుల గురిచేస్తోందని అన్నారు. ప్రభుత్వం గొప్పగా 104 వాహనాల ద్వారా గ్రామీణ ప్రజలకు సేవలు అందిస్తున్నామని గొప్పలు చెబుతూ కాలం గడుపుతున్నారని మరి ఆ వాహనాలను నడిపే డ్రైవర్లపై చిన్నచూపు ఎందుకని ప్రశ్నించారు. ప్రభుత్వ ప్రతిష్ట కాపాడుతున్న 104 ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించి వారి న్యాయం చేయాలని కోరారు. ప్రైవేట్ వ్యక్తులకి ఇవ్వడం వలన ప్రజాధనం లూటీ తప్ప ఎవరికీ ఉపయోగం లేదన్నారు. అందుకే 104 వాహనాల నిర్వహణను ప్రభుత్వమే తీసుకోవాలన్నారు. ఐదు సంవత్సరాలు సర్వీస్ వున్న వారికి వేతనాల పెంచాలని డిమాండ్ చేశారు. గ్రామీణ స్థాయిలో ప్రజలకు ఇంకా మెరుగైన వైద్యసేవలు అందాలంటే సిబ్బందిని పెంచాలన్నారు. సిబ్బందిని తగ్గించి పనిభారం పెంచడం దారుణమన్నారు. 104 ఉద్యోగుల సమస్యలు పరిష్కరించకుంటే భవిష్యత్తులో పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న 104 ఉద్యోగులు, యూనియన్ నాయకులు

పదిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి : డీఈవో

ప్రజాశక్తి- బంగారుపాళ్యం : పదవ తరగతి పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని డీఈవో బాబు రాజేంద్రప్రసాద్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమంగా పాఠశాలకు రావాలని, పాఠశాల హాజరు శాతాన్ని ఉన్నదా లేదా అని పరిశీలించుకోవాలన్నారు. 100 రోజుల కార్యక్రమాన్ని విజయవంతం చేసి ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ఆస్కారం ఉంటుందని ఇంకను పాఠశాలకు హాజరుకాని విద్యార్థులను ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి వాళ్ళను పాఠశాలకు హాజరయ్యే విధంగా చూడాలన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజేంద్రన్ ఉపాధ్యాయులు జనార్ధన్ రెడ్డి, ఘంటా మోహన్, నరహరి బాబు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పాఠశాలలో మాట్లాడుతున్న డీఈవో రాజేంద్ర ప్రసాద్

పృథ్వీ మిత్ర లైఫ్ టైం అచీవ్‌మెంట్ అవార్డులు

ప్రజాశక్తి - ఎస్ఆర్ పురం: మండలంలోని 49. కొత్తపల్లి మిట్టలో ఉన్న పృథ్వీ మిత్ర రైతు ఉత్పత్తిదారుల సేవ సంఘంకు జాతీయ రైతుదినోత్సవ సందర్భంగా లైఫ్ టైం అచీమ్మెంట్ అవార్డులు దక్కాయి. మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ చరణ్ సింగ్ జయంతి సందర్భంగా మంగళవారం తిరుపతిలో జాతీయ రైతు దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గత కొన్ని సంవత్సరాలుగా ప్రకృతి వ్యవసాయం అభివృద్ధి చేస్తూ రసాయనాలు లేని వ్యవసాయం చేస్తున్న కెయం నేచురల్ ఫామ్స్ ప్రేమ్ చంద్, శ్రీ మీనా చంద్రన్ నేచర్ ఫామ్స్‌కు చెందిన ఎట్టేరి దేవరాజులుకు లైఫ్ అచీమ్మెంట్ అవార్డును నవయుగ ఫౌండేషన్ ఛైర్మన్ వెంకట కృష్ణారెడ్డి, రాష్ట్రస్థాయి కమిటీ అందజేశారు. దేవరాజులు మరికొంత మంది మిత్రులతో కలిసి కొత్తపల్లి మిట్టలో పృథ్వీ మిత్ర రైతుల సహకార సంఘాని ఏర్పాటు చేశారు. ఈ సంఘం ద్వారా ప్రజలలో ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పిస్తూ మన పూర్వీకులు వాడుతున్న దేశీవాలి రకం విత్తనాల ఉత్పత్తులను పెంచడం కోసం చేస్తున్న కార్యక్రమాలను నవయుగ చారిటబుల్ ట్రస్ట్ తిరుపతి వారు గుర్తించి ఛైర్మన్ వెంకట కృష్ణారెడ్డి పృథ్వీ మిత్రులకు అభినందనలు తెలుపుతూ ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో దక్షిణ భారత దేశ ప్రకృతి వ్యవసాయ శిక్షణ నిపుణులు డాక్టర్ నాగరాజు, బసంపల్లి డాక్టర్ గంగాధరం, మురళి, సెంధోల్ కుమార్ రెడ్డి, రైల్వే కోడూరు ఆదర్శ రైతు రిటైర్డ్ మిల్ట్రీ ఆఫీసర్ వెంకటరామరాజు తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీలకు 5 జీ స్మార్ట్‌ఫోన్లు

ప్రజాశక్తి- పలమనేరు: అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లకు మంగళవారం 5జీ స్మార్ట్ ఫోన్లు స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పలమనేరు శాసనసభ్యులు అమర్నాథరెడ్డి అందజేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత అంగన్వాడీ వ్యవస్థకు ప్రభుత్వం చేస్తున్న కృషిని అభినందిస్తూ పలువురు సూపర్వైజర్లు, అంగన్వాడి టీచర్లు హర్షం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పిల్లల పట్ల అంగన్వాడీలకు తల్లిదండ్రులకు మించిన బాధ్యత ఉంటుందన్నారు. చిన్నారుల పట్ల మంచి క్రమశిక్షణతో పాటు అలవాట్లను నేర్పించి మంచి సమాజ ఏర్పాటుకు కృషి చేయాలన్నారు. గ్రామాలలో తలెత్తే సమస్యలను ప్రభుత్వానికి వారధిగా నిలుస్తున్నారని, బాల్య వివాహాలను అడ్డుకోవడంలో ప్రధాన భూమిక పోషించాలని సూచించారు. నియోజకవర్గంలోని సుమారు 483 మంది అంగన్వాడీ కార్యకర్తలకు మొబైల్ ఫోన్లో ఆయన పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎన్వీ.రమణారెడ్డి, పలమనేరు, బైరెడ్డిపల్లి సిడిపిఓలు ఉమారాణి, అరుణ శ్రీ, సూపర్వైజర్లు మాధవి లత, నజ్మా, లతా కల్పన, సునీత, గీతమ్మ, రమాదేవి, మాధవి, స్వర్ణశ్రీ పాల్గొన్నారు.

రోగులకు నాణ్యమైన వైద్యసేవలు అందించాలి: కలెక్టర్

వేలూరు సిఎంసి - చిత్తూరు క్యాంపస్‌కు ఎంఓయు



సిఎంసి వేలూరు ప్రతినిధులతో ఎంఓయు పత్రాలను మార్చుకుంటున్న కలెక్టర్

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్

వేలూరు సిఎంసికి చిత్తూరు క్యాంపస్ మధ్య పబ్లిక్ ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ (పిపిపి) విధానంలో అవగాహన ఒప్పందం (ఎంఓయు) కుదిరింది. ఈ మేరకు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడుతూ రోగులకు నాణ్యమైన వైద్యసేవలు అందించడమే ప్రభుత్వ ముఖ్య ఉద్యేశమని పేర్కొన్నారు. అందులో భాగంగానే ఎంఓయు కుదుర్చుకున్నట్లు తెలిపారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్లోని సమావేశ మందిరంలోని వేలూరు సిఎంసికి చిత్తూరు క్యాంపస్‌కు మధ్య పిపిపి విధానంలో అవగాహన ఒప్పందం కుదిరినట్లు కలెక్టర్ సిఎంసి తరపున డైరెక్టర్ డాక్టర్ విక్రమ్ మ్యాథ్యూస్ ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు. ఈ ఒప్పందం ప్రకారం మిట్టూరు వార్డులో ఉన్న ప్రభుత్వ పాత ప్రసూతి కేంద్రంలో సిఎంసి చిత్తూరు క్యాంపస్ వైద్యులను నియమించి అవుట్‌పేషెంట్ చికిత్సలు, వైద్య సలహాలు, చికిత్స సమన్వయ సేవలను అందించనుందని తెలిపారు. కలెక్టర్ మాట్లాడుతూ పట్టణ ప్రాథమిక వైద్యసేవల ప్రమాణాలను పెంపొందించేందుకు ఇది ఒక నూతన ముందడుగు అని తెలిపారు. ప్రజారోగ్య రంగంలో ఇలాంటి వినూత్న భాగస్వామ్యాలకు ప్రభుత్వం సంతోషంగా ముందుకు వచ్చి మద్దతు ఇస్తోందని, భవిష్యత్తులోనూ ఈ తరహా కార్యక్రమాలను ప్రోత్సహిస్తామన్నారు. సిఎంసి డైరెక్టర్ మాట్లాడుతూ సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు వైద్యసేవలు అందించడమే సిఎంసి ప్రధాన లక్ష్యమని, ఆ లక్ష్యసాధనలో ప్రభుత్వంతో కలిసి పనిచేసే అవకాశం లభించడం సంతోషంగా ఉందన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ సుధారాణి, మున్సిపల్ కమిషనర్ నరసింహ ప్రసాద్, మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ లోకేష్, సిఎంసి చిత్తూరు క్యాంపస్ చెందిన అసోసియేట్ డైరెక్టర్ డాక్టర్ ఉదయ్ జకారియా, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఐ.రాజేష్, కమ్యూనిటీ మెడిసిన్ విభాగాధిపతి డాక్టర్ డోరోథీ లాల్, ఐసీఎంఆర్ ప్రాజెక్ట్ సైంటిస్ట్ డాక్టర్ లోకేష్, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ అశ్విన్, అధికారులు పాల్గొన్నారు.

హెల్మెట్ ప్రాణానికి రక్ష

రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన

చిత్తూరులో..

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: జిల్లా అంతటా హెల్మెట్ ధారణ, రోడ్డు భద్రతా నియమాలపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ మేరకు మంగళవారం చిత్తూరు పట్టణంలోని పిసిఆర్ కూడలిలో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ లక్ష్మీ నారాయణ హెల్మెట్ వాడకంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువగా తలకు గాయాలు అవ్వడం వల్లే ప్రాణనష్టం జరుగుతుందని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా నాణ్యమైన హెల్మెట్ ధరించాలని సూచించారు. ట్రాఫిక్ నియమాలు పాటించడం, వేగ నియంత్రణ, మద్యం తాగి వాహనం నడపకపోవడం వంటి అంశాలపై ప్రజలు జాగ్రత్తలు పాటించాలని విజ్ఞప్తి చేశారు.

బంగారుపాళ్యం: హెల్మెట్ వాడకంతో ప్రాణాలకు రక్షణ ఉంటుందని సిఐ శ్రీనివాసులు తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నుండి పోలీస్‌స్టేషన్ వరకు హెల్మెట్ పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహదారులు తప్పనిసరిగా హెల్మెట్ వాడాలని, రోడ్డు భద్రతా ప్రమాణాలు పాటించాలని కోరారు. ఎంఈఓలు నాగేశ్వరరావు, రమేష్ బాబు ప్రధానోపాధ్యాయులు రాజేంద్ర, ఎస్సై ప్రసాద్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

బైరెడ్డిపల్లి : రోడ్డు ప్రమాదాలను నివారించడంతో పాటు ద్విచక్ర వాహనదారుల ప్రాణ భద్రతే లక్ష్యంగా పోలీస్‌స్టేషన్ ఎస్సై కెవి.చందనప్రియ ఆధ్వర్యంలో హెల్మెట్ వినియోగంపై అవగాహన ర్యాలీ నిర్వహంచారు. ఈ సందర్భంగా రోడ్లపై ద్విచక్ర వాహనాలతో ప్రయాణిస్తున్న వారికి హెల్మెట్ ధరించడం ఎంత అవసరమో వివరించారు. ప్రజలు పోలీసులకు సహకరించి రోడ్డుభద్రతా నియమాలను పాటించాలని కోరారు.

బైరెడ్డిపల్లిలో..

శాంతిపురంలో..

శాంతిపురం: మండల కేంద్రమైన శాంతిపురంలోని వైఎస్ఆర్ సర్కిల్ వద్ద మంగళవారం కుప్పం డీఎస్పీ బి.పార్థసారధి ఆధ్వర్యంలో రోడ్ సేఫ్టీ గురించి ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డీఎస్పీ, కుప్పం రూరల్ సీఐ జే.మల్లేష్ యాదవ్ వాహనదారులకు హెల్మెట్ వాడకం వలన ఉపయోగాలు, రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా నాణ్యమైన హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని సూచించారు. రాళ్ళబూదుగూరు ఎస్సై ఐ.నరేష్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

పలమనేరు: పలమనేరు డీఎస్పీ ప్రభాకర్ ఆధ్వర్యంలో ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ ధారణ తప్పనిసరి అని, రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని కోరుతూ మంగళవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ నుంచి ప్రారంభమైన ర్యాలీని ఎమ్మెల్యే అమరనాథరెడ్డి ప్రారంభించారు. అనంతరం పలువురు యువకులకు ఉచితంగా హెల్మెట్లను పంపిణీ చేశారు. పలమనేరు, గంగవరం సిఐలు మోహన్ రెడ్డి, ప్రసాద్, ఎస్సైలు లోకేష్ రెడ్డి, స్వర్ణతేజ పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్

వివిధ రకాల వ్యాధులతో ఆసుపత్రుల పాలై, ఆర్థికంగా చితికిపోయిన వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయాన్ని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు అందిస్తూ అండగా నిలిచారు. చిత్తూరు ఎంపీ సిఫార్సుతో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రూ.7,52,780లక్షల విలువైన చెక్కులను మంగళవారం చిత్తూరు ఎంపీ కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేశారు.

ఎమ్మెల్యేలను కలిసిన షణ్ముగరెడ్డి

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: చిత్తూరు పార్లమెంటరీ తెలుగుదేశం పార్టీ నూతన అధ్యక్షుడిగా నియమితులైన షణ్ముగ రెడ్డి చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. మంగళవారం చిత్తూరులో ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్‌ను కలిసి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే షణ్ముగ రెడ్డి ని అభినందించి, శాలువాతో సత్కరించారు.

యాదమరి: పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్‌ని చిత్తూరు పార్లమెంటరీ తెలుగుదేశం పార్టీ నూతన అధ్యక్షుడిగా నియమితులైన షణ్ముగ రెడ్డి కలిసి ధన్యవాదాలు తెలిపి శాలువతో సత్కరించారు. పూతలపట్టు, ఐరాల మండల అధ్యక్షులు దొరబాబు చౌదరి, హరిబాబు నాయుడు, గిరినాయుడు, ఎంఆర్.మోహన్, ప్రవీణ్, చిత్రనాయుడు, దేవాజీ పాల్గొన్నారు. **పలమనేరు:** క్రమశిక్షణ అంకితభావంతో పార్టీ కోసం పని చేస్తానని చిత్తూరు పార్లమెంట్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా నియమితులైన షణ్ముగరెడ్డి పేర్కొన్నారు. చిత్తూరు పార్లమెంటరీ తెలుగుదేశం పార్టీ నూతన అధ్యక్షుడిగా నియమితులైన షణ్ముగ రెడ్డి పలమనేరు శాసన సభ్యులు అమరనాథ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలసి ధన్యవాదాలు తెలిపారు. గణేష్, ఏలూమలై, బాల్ రెడ్డి, లక్ష్మిపతి, మహేష్, గోపాల్, పీ.మహేష్ పాల్గొన్నారు.

స్వామివారిని దర్శించుకున్న హరి జవహర్లాల్

ప్రజాశక్తి- ఐరాల: కాణిపాకం ఆలయం పరిపాలక వ్యవహారాల పై ఎండోమెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎం.హరి జవహర్లాల్ మంగళవారం రివ్యూ మీటింగ్ నిర్వహించారు. పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్, ప్రిన్సిపల్ సెక్రటరీతో కలిసి స్వామివారిని దర్శించుకున్నారు. కాణిపాకం ఆలయ బోర్డ్ ఛైర్మన్ మణినాయుడు, ఆలయ ఈఓ, ఎండోమెంట్ అధికారులు, ఐరాల మండల అధ్యక్షులు హరిబాబు నాయుడు, నియోజకవర్గ పోల్ మేనేజ్మెంట్ కోఆర్డినేటర్ గిరినాయుడు, పాల్గొన్నారు.

యూటీఎఫ్ మండల
అధ్యక్షకార్యదర్శుల ఎన్నిక ఏకగ్రీవం

జి.సి.కె. ప్రసాద్

ఎస్. వెంకటరమణ

ప్రజాశక్తి- సోమల: మండల యూటీఎఫ్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. యుటిఎఫ్ మండల అధ్యక్షులుగా జిసికె.ప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా ఎస్వీ.రమణ, గౌరవాధ్యక్షుడుగా లక్ష్మీపతి, సహాధ్యక్షులుగా ఎం.సుజాత జయప్రకాష్, కోశాధికారిగా జనార్దన్, మహిళా అధ్యక్షురాలుగా ఇందిరాలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలపై నిరంతర పోరాటాలు చేస్తూ న్యాయమైన ఉపాధ్యాయుల డిమాండ్ల పరిష్కారం కోసం ఎప్పుడు ప్రభుత్వంతో పోరాటం చేస్తూ ఉంటామన్నారు. కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఏపీటీఎఫ్ మండల నూతన కార్యవర్గం ఎన్నిక
జిల్లా ఉపాధ్యక్షులు నవీన్ కుమార్

ప్రజాశక్తి- బంగారుపాళ్యం: ఏపీటీఎఫ్ మండల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకునే కార్యక్రమం మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో జిల్లా ఉపాధ్యక్షులు టిజె.నవీన్ కుమార్ అధ్యక్షతన జరిగింది. మండల అధ్యక్షులుగా కె.రవీంద్ర ప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా బి.శంకరయ్య, ఆర్థిక కార్యదర్శిగా విద్యాసాగర్, గౌరవాధ్యక్షులుగా వాసుదేవయ్య, ఉపాధ్యక్షులు, కార్యదర్శులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందించాలని ఉపాధ్యాయులకు రావలసిన ఆర్థికనిధులు విధులపై ఉపాధ్యాయులకు తెలియజేయాలన్నారు. అనంతరం ఏకగ్రీవంగా ఎన్నికైన వారిచేత ప్రమాణ స్వీకారం చేయించారు. జిల్లా మాజీ అధ్యక్షులు గోపీనాద్, ముత్యాల్, అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, జగదీష్, ప్రభాకర్, జిల్లా నాయకులు వేణు, లక్ష్మీపతి, అఫ్జల్ బాషా, మండల నాయకులు పాల్గొన్నారు.

ఆరు పంచాయతీలలో గ్రామసభలు

ప్రజాశక్తి - సోమల: మండలంలోని ఎస్.నడింపల్లి, నంజంపేట పంచాయతీల సచివాలయాల వద్ద ఈనెల 24వ తేదీ ఉదయం 10.30 నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు రీ సర్వే గ్రామసభ, 26వ తేదీ సోమల, తమ్మి నాయునిపల్లి పంచాయతీలలోని గ్రామ సచివాలయాల వద్ద రీ సర్వే గ్రామసభలు, 27వ తేదీ వల్లిగట్ల, కామిరెడ్డివారిపల్లి పంచాయతీలలో సచివాలయాల వద్ద రీసర్వే గ్రామసభలు నిర్వహించనున్నట్లు తహశీల్దార్ మధుసూదన్ తెలిపారు. రీసర్వే గ్రామసభకు వచ్చే రైతులు తమ భూములకు సంబంధించిన సమస్యలు ఉంటే గ్రామ సభలో చర్చించి పరిష్కారం చేసుకోవచ్చని, రైతులు తమ వెంట పట్టాదారు పాసు పుస్తకం, ఆధార్ కార్డు, ఫోటో ఇంకా డాక్యుమెంట్లు తప్పక తీసుకురావాలని గ్రామసభలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

గ్రామాల్లో ఎల్ఈడీ బల్బులు ఏర్పాటు

ప్రజాశక్తి- రామకుప్పం: గ్రామాల్లో ఎల్ఈడీ బల్బులు ఏర్పాటుతో చీకటిని పారదోలేందుకు ఆటోమేటిక్ ఎల్ఈడి బల్బులు అమర్చుతున్నట్లు రాష్ట్ర గ్రంధాలయ సంస్థ డైరెక్టర్ మునస్వామి పేర్కొన్నారు. మంగళవారం బల్ల సచివాలయంలో ఎల్ఈడి బల్బులను గ్రామాలకు పంపిణీ చేశారు. సీఎం చంద్రబాబు నేతృత్వంలో కుప్పం నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లోనూ ఎల్ఈడి బల్బులు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. వైసిపి ఐదేళ్ల పాలనలో వీధిదీపాలు సైతం ఏర్పాటు చేయకపోగా గ్రామాల్లో అభివృద్ధి ఆగిపోయి అటకెక్కిందన్నారు. చంద్రబాబు నాయుడు సీఎం కాగానే గ్రామాల్లో అభివృద్ధి పనులు పరుగులు పెడుతున్నాయన్నారు. నాగభూషణం, మునిరత్నం, శ్రీనివాసులు, హనుమంతు, ఎర్రప్ప, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా టీడీపీ అధ్యక్షుడికి ఘన సన్మానం

ప్రజాశక్తి- బైరెడ్డిపల్లి: తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులుగా షణ్ముగం రెడ్డిని ఎంపిక చేయడం పట్ల పార్టీ శ్రేణుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. ఈనేపథ్యంలో మంగళవారం పలమనేరు పార్టీ కార్యాలయంలో జిల్లా టీడీపీ అధ్యక్షుడు షణ్ముగం రెడ్డి పలమనేరు ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. వారిద్దరికి బైరెడ్డిపల్లి గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు సాయి ప్రతాప్ గౌడ్ ఆధ్వర్యంలో ఘన సన్మానం నిర్వహించారు. గౌనిటివ్వపల్లె రాజేష్, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు నాగభూషణం జిల్లా అధ్యక్షుడికి శాలువ కప్పి సత్కరించారు.

టిడిపిలో చేరిన 25 కుటుంబాలు

ప్రజాశక్తి- కుప్పం: కుప్పం మండలం ఎం.కె నూరు గ్రామానికి చెందిన 25 కుటుంబాలు వైసిపిని వీడి మంగళవారం టిడిపిలో చేరారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళుతున్న సీఎం చంద్రబాబు కుప్పం నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారని అభివృద్ధిలో తాము భాగస్వాములం కావాలని టిడిపిలో చేరుతున్నట్లు వారు పేర్కొన్నారు. టిడిపిలో చేరిన వారికి ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ వైస్ చైర్మన్ మునిరత్నం, పీకెఎం ఉడా చైర్మన్ సురేష్ బాబు కండువాలు కప్పి ఆహ్వానించారు. మండల అధ్యక్షుడు రాజగోపాల్, ఏపీ బిసి సి డైరెక్టర్ సి.బిఎస్కుమార్, మాజీ ఎంపీపీ సాంబశివం, సింగిల్ విండో అధ్యక్షుడు కృష్ణమూర్తి, కడ అడ్వైజర్ కమిటీ సభ్యుడు రామచంద్ర పాల్గొన్నారు.

మాదకద్రవ్యాల అమ్మకాలపై నిఘా

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: స్థానిక జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో నియోజకవర్గస్థాయి సమావేశం మహిళాభివృద్ధి శిశు సంక్షేమశాఖ జిల్లా అధికారిణి వెంకటేశ్వరి అధ్యక్షతన మంగళవారం మిషన్ శక్తి, మిషన్ వాత్సల్య పథకాల అమలు గురించి మండల, గ్రామస్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో బాల్యవివాహాల నిర్మూలన, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు బాలల అక్రమ రవాణాను అరికట్టుటకు బాలలు, మహిళలపై లైంగిక దాడులను నిలుపుదల చేయుటకు ప్రభుత్వాలను అరికట్టుటకు, గ్రామ, వార్డు స్థాయిలో ఏర్పాటు చేయబడిన గ్రామ, వార్డు స్థాయి బాల్య వివాహాల నిర్మూలన, నియంత్రణ కమిటీలు, బాలల సంరక్షణ సంక్షేమ కమిటీలు తప్పనిసరిగా నిర్వహించాలన్నారు. సర్పంచ్ అధ్యక్షతన, వార్డు స్థాయిలో కౌన్సిలర్ అధ్యక్షతన అన్ని శాఖల సంబంధించిన గ్రామస్థాయి అధికారులు స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు పాల్గొనాలని తెలిపారు. ప్రతి నెల మొదటి శుక్రవారం, మూడవ శుక్రవారం సమావేశంలో నిర్వహించి అంశాలను సంబంధిత బాల మహిళా శిశు సంక్షేమశాఖ కార్యాలయానికి సమర్పించాలని సూచించారు. పని ప్రదేశాలలో మహిళలపై లైంగిక వేధింపుల నివారణ కొరకు కమిటీలను ఏర్పాటు చేసి ఆ వివరాలను మండలస్థాయి నోడల్ అధికారి ఎంపీడీవోకు మహిళా శిశు సంక్షేమశాఖ జిల్లా కార్యాలయానికి అందజేయాలని తెలిపారు.

ఎంపీడీవో బాలాజీకి ఘనవీడ్కోలు

ప్రజాశక్తి- బైరెడ్డిపల్లి: మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం ఎంపీడీవో రాజేంద్ర బాలాజీ ఘనంగా వీడ్కోలు సమావేశం నిర్వహించారు. 2020లో ఈవోపీఆర్డీగా విధులు నిర్వహించిన రాజేంద్ర బాలాజీ ప్రమోషన్ పొంది ఎంపీడీవో స్థాయికి ఎదిగి పలమనేరు ఎంపీడీవోగా బదిలీ అవ్వడం సంతోషంగా ఉందని మండలంలోని పంచాయతీ కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులు ఆయనసేవలను కొనియాడారు. గ్రామీణాభివృద్ధి, పరిపాలనావ్యవస్థలో బాలాజి చూపిన సమర్థత, నిబద్ధత ప్రతి ఉద్యోగికి ఆదర్శమని పేర్కొన్నారు. ఎంపీడీవో చంద్రశేఖర్‌రెడ్డి, డిప్యూటీ ఎంపీడీవో నాగార్జునరెడ్డి, ఏవో ఆనందబాబు, ఎంఈఓలు మహబూబ్ బాషా, సుబ్రహ్మణ్యం, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎలక్ట్రిక్ సైకిళ్ల పై అవగాహన

ప్రజాశక్తి- కుప్పం: కుప్పం మున్సిపాలిటీ పరిధిలోని తంబిగానిపల్లి సచివాలయం వద్ద ఎలక్ట్రిక్ సైకిళ్లపై టిడిపి నేతలు అవగాహన కల్పించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా సీఎం చంద్రబాబు అతి తక్కువ ధరకే ప్రజలకు ఎలక్ట్రిక్ సైకిళ్లను అందిస్తున్నారని, ముందుగా రూ.5000లు చెల్లించి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. ఎలక్ట్రిక్ సైకిల్‌కు సంబంధించిన కరపత్రాలను మున్సిపల్ చైర్మన్ సెల్వరాజ్, మున్సిపల్ పార్టీ కాలీషా వెంకటేష్, టిడిపి నేతలు ఆవిష్కరించారు. కార్యక్రమంలో వస్తుకుల క్రెడిట్ డైరెక్టర్ వేణు, రెస్కో డైరెక్టర్ ఆర్ముగం, క్లస్టర్ ఇంచార్జ్ లోకేష్, మాజీ సర్పంచ్ సురేష్, సి.నాగేంద్ర పాల్గొన్నారు.

రీ ఓపెన్ ఫిర్యాదులను పరిశీలించిన ఆర్డీఓ

ప్రజాశక్తి-పెద్దపంజాణి: ఇదివరకే భూసమస్యను పరిష్కరించిన మళ్లీ రీ ఓపెన్ చేసిన 15మంది అర్జీదారులను మంగళవారం ఆర్డిఓ భవాని పరిశీలించారు. మంగళవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో పెద్దపంజాణి, కోగిలేరు, అప్పినపల్లి, కొళత్తూరు, రెవెన్యూ గ్రామాల్లో 15 మంది రైతులు ఇదివరకే భూ సమస్యను పరిష్కరించినా వారు సంతృప్తి చెందకపోవడంతో ఫిర్యాదులను రీఓపెన్ చేశారు. ఆ రైతులతో ఆర్డిఓ భవాని నేరుగా సమస్యను అడిగి తెలుసుకున్నారు. ఈ సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని తహశీల్దార్ గ్రామరెవెన్యూ అధికారులను ఆదేశించారు. తహసిల్దార్ హనుమంతు, డిప్యూటీ తహశీల్దార్ రమేష్, గ్రామ రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

ముగిసిన ఎన్ఎస్ఎస్ క్యాంపు

ప్రజాశక్తి- వెదురుకుప్పం: మండలంలోని వైఎస్సార్ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్ఎఫ్ఎస్ క్యాంపు ఏడవ రోజు ముగింపు సభను పెరుమాళ్ళపల్లి గ్రామంలో నిర్వహించారు. మంగళవారం ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంపులో భాగంగా గ్రామాల్లో పరిశుభ్రత, పారిశుధ్యం, సామాజిక స్పృహ, ఇతరుల పట్ల స్నేహభావం వంటి అంశాలపై గ్రామస్తులకు వాలంటీర్లు అవగాహన కల్పించారు. గ్రామసభలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి.అన్నపూర్ణ శారద అధ్యక్షతన నిర్వహించిన సభలో గ్రామసర్పంచ్ శశి ఆనందరెడ్డి పాల్గొని మాట్లాడారు. ఎన్ఎస్ఎస్ బృందం ప్రత్యేక సేవలను అందించినదని కొనియాడారు. గ్రామ ఉపసర్పంచ్ బి.పద్మనాభం రెడ్డి, గ్రామకమిటీ ప్రెసిడెంట్ రామకృష్ణారెడ్డి, ఎన్ఎస్ఎస్ కమిటీ మెంబర్లు నాగేశ్వరరావు, లావణ్య కుమారి, శ్రీనివాసులు, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ డాక్టర్ సి.మంగళ గౌరీ పాల్గొన్నారు.

రీ సర్వేతో భూ వివాదాలకు పరిష్కారం

ప్రజాశక్తి- పెద్దపంజాణి: ప్రభుత్వ ఆదేశంతో భూములు రీసర్వే ద్వారా వివాదాలు శాశ్వత పరిష్కారం అవుతాయని మండల తహశీల్దార్ హనుమంతు అన్నారు. మంగళవారం బొమ్మరాజుపల్లి గ్రామంలో భూములు రీసర్వేపై రైతులతో గ్రామసభ, ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రీ సర్వే జనవరి 2వ తేదీ నుంచి భూమి సర్వే చేస్తామని, రైతులందరూ వారి భూములకు సంబంధించిన దస్తావేజులు, లేటెస్ట్ వన్ బి, పాస్బుక్, బ్యాంక్ పాస్ బుక్, ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలు, 2 కలర్ ఫోటోలు తీసుకోని వారు వారి భూముల వద్ద రావాలని గ్రామసభ ద్వారా రైతులకు తెలియజేశారు. పట్టాదారులు ఎవరైనా చనిపోయి ఉంటే వారి వారసులకు పాస్బుక్ మార్చుట కొరకు సచివాలయంలో తగిన ఆధారాలతో,మ్యుటేషన్ కోరకు అప్లై చేసుకోవాల్సిందిగా సూచించారు. ఈ గ్రామసభలో రీ సర్వే డిప్యూటీ తహశీల్దార్ యుగేష్ రెడ్డి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాకేష్ కుమార్ పాల్గొన్నారు.

నిరాశ్రయులకు వస్త్రాలు పంపిణీ

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: చిత్తూరు నగరంలో పెరుగుతున్న చలి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని సపోర్ట్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిరాశ్రయులకు నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సపోర్ట్ సంస్థ అధ్యక్షులు జోసఫ్ రాజు పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ శీతాకాలంలో చలి నుండి రక్షణ కల్పించాలనే ఉద్దేశంతో నిరాశ్రయులకు నాణ్యమైన దుస్తులను అందించామని తెలిపారు. మెప్మా, నగరపాలక సంస్థ సహకారంతో చిత్తూరులో పేదరిక నిర్మూలనకు, నిరాశ్రయుల సంక్షేమానికి తమ వంతు కృషి కొనసాగిస్తామని తెలిపారు.

ముందస్తు క్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: చిత్తూరు నగరపాలక సంస్థ మేయర్ ఛాంబర్‌లో ముందస్తు క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, చుడా ఛైర్‌పర్సన్ కఠారి హేమలత, నగరపాలక కమిషనర్ నరసింహప్రసాద్, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ అముదకు ముందస్తు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మేయర్ అముద కేక్ కట్ చేసి అందరికీ పంచి పెట్టారు.

పుంగనూరు: క్రిస్మస్ పండుగ సందర్భంగా పుంగనూరు పట్టణ పురవీధుల్లో ముందస్తు సంబరాలు నిర్వహించారు. మంగళవారం పూజగానుపల్లి నూతన యెరూషలేమ చర్చి వద్ద నుండి నాగపాల్యంలో గల సిఎస్ఐ చర్చి వరకు క్రైస్తవ సంఘ పాస్టర్లు, సంఘ సభ్యులు పాదయాత్రగా ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో కవతంపల్లి హేమచంద్ర, నోవానారాయణ, షాలేము చర్చ్ పాస్టర్ రెడ్డి అప్ప రెడ్డి, జోసెఫ్, దానియేలు తదితరులు పాల్గొన్నారు.

గంగాధర నెల్లూరు: మండలంలోని తూగుండ్రం దళితవాడలోని సిఎస్ఐ చర్చి విద్యుత్ దీపాలతో అలంకరించారు. మంగళవారం తూగుండ్రం సిఎస్ఐ చర్చి విద్యుత్ కాంతులతో అలంకరించి చర్చిలో ప్రత్యేక ప్రార్థనలకు గ్రామస్తులు ఏర్పాట్లు పూర్తి చేసామన్నారు చర్చి ఆవరణలో బోధతో గుడిసె ఏర్పాటు చేసి ఏసు జన్మ వృత్తాంత బొమ్మలతో ఏర్పాటు చేసి అలంకరించారు.

వెదురుకుప్పం: మండలం పరిధిలోని పచ్చికాపల్లం గ్రామంలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పుత్తూరు హెచ్‌పి గ్యాస్ ఎజెన్సీ వ్యవస్థాపకులు రవికుమార్ గ్రామంలోని 75 మంది పేదలకు కొత్త బట్టలు, మహిళలకు చీరలు, కేకులు పంపిణీ చేయడంతోపాటు భోజన ఏర్పాట్లు చేశారు. పి. హిందుమతి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. పాస్టర్లు పాల్ మహేంద్ర, రెవ.చంద్రశేఖర్, దీపక్ మెడికల్ బోర్డ్ ఛైర్మన్, ఆనంద్ భోపాల్, ఏసు పాల్గొన్నారు.

పలమనేరు: తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు నాగరాజు ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయంలో పలమనేరులో సెమీ క్రిస్మస్ వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై కేక్ కట్ చేసి క్రిస్మస్ వేడుకలను ప్రారంభించారు. అనంతరం మున్సిపల్ కార్మికులు, సిబ్బందికి బట్టలను పంపిణీ చేశారు. మున్సిపల్ కమిషనర్ ఎన్‌వి.రమణారెడ్డి, నాయకులు బ్రహ్మయ్య, కుట్టి, గిరిబాబు, ఖాజాపీర్, మదన్, బిఆర్సి కుమార్, రూపేష్, సుధాకర్, పాస్టర్ జైపాల్ శ్రీనివాసులు, చిన్నీ, నదీం పాల్గొన్నారు.

కుప్పం: కుప్పం కాలేజ్ ఆఫ్ నర్సింగ్‌లో ముందస్తు క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. బీసీఎన్ విద్యా సంస్థల అధినేత బీసీ నాగరాజ్, కళాశాల చైర్పర్సన్ శాంతా నాగరాజ్ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు. ప్రేమ, ఐక్యత, సేవాభావం గురించి వివరించారు. కళాశాల ప్రాంగణాన్ని క్రిస్మస్ అలంకరణలతో అందంగా ముస్తాబు చేశారు. విద్యార్థులు క్రిస్మస్ కేరత్స పాండి, నాటకాలు, నృత్యాలు ప్రదర్శించి అందరినీ ఆకట్టుకున్నారు. సాంటాక్లాజ్ వేషధారణ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

జిల్లాస్థాయి కరాటే నేషనల్ ఛాంపియన్ షిప్‌లో
మండల విద్యార్థికి బంగారు పతకం

ప్రజాశక్తి- సోమల: సోమల మండలం మేజర్ పంచాయతీ కేంద్రమైన కందూరు గ్రామంలోని శ్రీ భారతి విద్యా మందిర్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు నాలుగవ తరగతి చదువుతున్న ఐ దేశిక్ అనే విద్యార్థి ఇటీవల జిల్లా కేంద్రంలో నిర్వహించిన జిల్లా స్థాయి కరాటే నేషనల్ ఛాంపియన్షిప్ పోటీలలో పాల్గొని తెలంగాణ కు చెందిన విద్యార్థిపై విజయం సాధించి బంగారు పథకాన్ని కైవసం చేసుకున్నారని విద్యార్థి కరాటేలో ప్రతిభ చూపించడానికి శిక్షణ ఇచ్చిన అష్రద్ ను, తల్లిదండ్రులు పాఠశాల కరస్పాండెంట్ షేక్ మహమ్మద్ ప్రత్యేకంగా అభినందించారు. కరాటే పోటీలలో పాల్గొని బంగారు పతకాన్ని సాధించి పాఠశాలకు మండలానికి గ్రామానికి ఎంతో పేరు ప్రతిష్టలు తెచ్చారని విద్యార్థిని అభినందించారు.

వందశాతం ఉత్తీర్ణత సాధించాలి : ఎంఈవో

ప్రజాశక్తి- పలమనేరు: చిత్తూరు జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు పలమనేరు మండల విద్యాశాఖ అధికారి ఆధ్వర్యంలో మంగళవారం కన్వర్జెన్స్ మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఎంఈఓ లీలారాణి మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు 100శాతం ఉత్తీర్ణత సాధించేలా వంద రోజుల కార్యక్రమంలో అందించిన సూచనలు సలహాలు ఉపయోగించుకోవాలని అన్నారు. మండలంలో 10 ప్రాథమికోన్నత పాఠశాలలో ఈకార్యక్రమం జరుగుతోందని, స్పెషల్ ఆఫీసర్స్ అందరూ వారానికి రెండు రోజులు పాఠశాలను సందర్శించి ఉపాధ్యాయులకు విద్యార్థులకు తగిన సూచనలు సలహాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. అలాగే ప్రతి పాఠశాలలోనూ ముస్తాబు కార్యక్రమం తప్పకుండా నిర్వహించాలన్నారు. పలమనేరు ఎంపీడీవో భాస్కర్, ఎంఈఓ లీలారాణి, మున్సిపల్ డీఈ సురేష్ బాబు, ఐసిడిఎస్ సూపర్వైజర్ నజ్మా పాల్గొన్నారు.

రొంపిచర్ల: మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో జరుగుతున్న 100 రోజుల ప్రోగ్రాంలో మంచి ఫలితాలు సాధించాలని మండల ప్రత్యేక అధికారి వెంకటరమణ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మంగళవారం ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులతో 100 రోజుల ప్రోగ్రాంపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థుల కోసం ప్రభుత్వం 100 రోజుల ప్రోగ్రాంను అమలు చేస్తుందని దీని ద్వారా ఉపాధ్యాయులు ఉత్తమ ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలని సూచించారు. విద్యార్థులు పునాది దశలోనే ప్రాథమిక అంశాలు నేర్చుకోవాలని లక్ష్యంతో గ్యారెంటీడ్ ఫౌండేషన్ లిటరసీ అండ్ న్యూమరాసి కార్యక్రమాన్ని ప్రభుత్వం అమల్లోకి తీసుకొని వచ్చిందన్నారు. అలాగే అన్ని పాఠశాలల్లో ముస్తాబు కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. ఎంపీడీవో మధుసూదన్ రెడ్డి, ఎంఈఓ శ్రీనివాసులు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

కాసం ఫ్యాషన్స్‌ను ప్రారంభించిన సినీ నటి అనసూయ

ప్రజాశక్తి- పలమనేరు: మదనపల్లి రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన కాసం ఫ్యాషన్ వస్త్ర దుకాణంను శాసనసభ్యులు ఎన్.అమరనాథరెడ్డి, సినీనటి అనసూయ భరద్వాజ్ మంగళవారం ప్రారంభించారు. కాసం షాపింగ్ మాల్ పరిసర ప్రాంతప్రజలు, అనసూయ అభిమానులతో కిక్కిరిసిపోయింది. అభిమానుల కోరిక మేరకు సినిమా డైలాగులు, డాన్సులతో అదరగొట్టారు. అనంతరం ఎమ్మెల్యే అనసూయ రిబ్బన్ కట్ చేసి జ్యోతిప్రజ్వలన చేసి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ కాసం షాపింగ్ మాల్‌లోని బట్టలు క్వాలిటీ గురించి వివరించారు. ఈమధ్య ఒక సినిమా ఫంక్షన్‌లో సినీ నటుడు శివాజీ వ్యాఖ్యలపై గట్టిగా సమాధానం ఇచ్చారు. తిండి, బట్ట అనేవి పూర్తిగా వ్యక్తిగత విషయాలని, ఎవరికి నచ్చినట్లు వారు ఉండే స్వేచ్ఛ ఉంటుందని స్పష్టం చేశారు. వస్త్రధారణపై ఆంక్షలు విధించడం, విమర్శలు చేసే వారిలో అభద్రతా భావం ఉన్నట్లు కనిపిస్తోందని, అలాంటి వారిని చూస్తే తనకు జాలి కలుగుతోందని అన్నారు.

ప్రకృతి వ్యవసాయాన్ని ఉద్యమంలా సాగించండి

ఎంపీడీవో నీలకంఠేశ్వర్ రెడ్డి

ప్రజాశక్తి- పెనుమూరు: ప్రకృతి వ్యవసాయాన్ని ఒక ఉద్యమంలా సాగించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని మండల అభివృద్ధి అధికారి నీలకంటేశ్వర్ రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక పులిగుంట్లేశ్వర ప్రకృతి రైతు ఉత్పత్తిదారుల సంఘం కార్యాలయంలో ప్రకృతి వ్యవసాయ శిక్షణ కార్యక్రమం జరిగింది. ఎంపిడిఓ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం సాగించడం చాలా అవసరమన్నారు. విష, రసాయనాలతో ఎన్నో అనర్థాలు సంభవిస్తున్నాయని ప్రకృతి వ్యవసాయం సాగించిన నాడే ప్రజల ఆరోగ్యం బాగుంటుందని తెలియజేశారు. టిడిపి మండల పార్టీ అధ్యక్షులు రుద్రయ్య నాయుడు, ప్రకృతి వ్యవసాయ అధికారులు హనుమంతు, లక్ష్మి, మండల వైద్యాధికారిని మధులత, ప్రకృతి వ్యవసాయ అధికారులు హరికృష్ణా రెడ్డి, వెంకటేష్, గౌతమి, అనిల్ కుమారి పాల్గొన్నారు.

వృద్ధుడిని మోసం చేసి
ఏటిఎంలో నగదు స్వాహా

ప్రజాశక్తి-పుంగనూరు: ఏటీఎంలో నగదు డ్రా చేసేందుకు వెళ్లిన ఓ వృద్ధున్ని మోసం చేసి నగదు స్వాహా చేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ సంఘటనపై మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగింది. వారు తెలిపిన వివరాలు ఇలా.. పట్టణంలోని కొత్తిండ్లకు చెందిన రామచంద్రయ్య కుమార్తె చాయదేవి చౌడేపల్లి తహశీల్దార్ కార్యాలయంలో టైపిస్టుగా పనిచేస్తుంది. ఏటీఎంలో నగదు డ్రా చేసుకొని రమ్మని డిసెంబర్ 6న తండ్రి చేతికి ఏటీఎం కార్డు ఇచ్చింది. తన గోకుల్ సర్కిల్ ఇండియన్ బ్యాంక్ ఏటీఎంలో రామచంద్రయ్య డిసెంబర్ 6న నగదు డ్రా చేసేందుకు వెళ్లాడు. అదే సమయంలో గుర్తుతెలియని మరో వ్యక్తి ఏటీఎంలోకి వెళ్లారు. నగదును తొందరగా డ్రా చేయమని తొందర పెట్టాడు. నగదు నువ్వే తీసియాలని వృద్ధుడు ఆ వ్యక్తికి చెప్పాడు. అతను ఏటీఎం తీసుకుని అతని వద్ద ఉన్న ఏటీఎంను నగదు డ్రా చేసేలాగా ప్రయత్నించి ఇందులో బ్యాలెన్స్ లేదని చెప్పాడు. వృద్ధుడు అతినిచ్చిన ఏటీఎం తీసుకెళ్ళి పోగా గుర్తుతెలియని వ్యక్తి వృద్ధుని ఏటీఎం ద్వారా రూ.50వేలు డ్రా చేశారు. తిరుపతిలో ఓ నగల దుకాణంలో రూ.70వేలకు కొనుగోలు చేశారు. మొత్తం రూ.1.20 లక్షలు స్వాహా చేశాడు. ఛాయాదేవి ఇండియన్ బ్యాంక్ అధికారులకు విషయం చెప్పి ఏటీఎంను బ్లాక్ చేయించింది. సంఘటనపై పోలీసులు ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గంజాయి, ఎర్రచందనం
అక్రమ రవాణాపై నిఘా: డీఎస్పీ

ప్రజాశక్తి - రొంపిచర్ల: మండలంలో గంజాయి, ఎర్రచందనం అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా పెట్టాలని చిత్తూరు డీఎస్పి సాయినాథ్ అన్నారు. మంగళవారం రొంపిచర్ల పోలీస్ స్టేషన్‌ను డీఎస్పి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ గ్రామాలలో ఎక్కడైనా గంజాయి సాగు చేయడం, ఎర్రచందనం తరలించడం వంటి వాటిపై తప్పనిసరిగా నిఘా ఉంచాలని సిబ్బందికి సూచించారు. రాత్రిపూట గ్రామాలలో గస్తీ నిర్వహించాలన్నారు. ఎవరైనా కొత్త వ్యక్తులు కనబడితే వారిని అదుపులోకి తీసుకొని విచారించాలన్నారు. చోరీల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. విధి నిర్వహణలో సిబ్బంది నిర్లక్ష్యం చూపరాదని, న్యాయం కోసం పోలీస్ స్టేషన్‌కు వచ్చిన వారితో మర్యాదగా మాట్లాడాలని అన్నారు. అనంతరం స్టేషన్లోని రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కల్లూరు సిఐ జయరాం నాయక్, ఎస్సైలు మధుసూదన్, సుబ్బారెడ్డి, పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్రంలో పోలీసు వ్యవస్థ నిర్వీర్యమైంది

బీసీవైపినేత రామచంద్ర యాదవ్

ప్రజాశక్తి- పుంగునూరు: కూటమి ప్రభుత్వం తనపై ఉద్దేశపూర్వకంగానే కక్ష కట్టి, కుటుంబ మహిళల పైన, అనుచరుల పైన పోలీసులు వేధించినంతమాత్రాన భయపడమని భారతీయ చైతన్య యువజన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు రామచంద్ర యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పట్టణంలోని ఎల్ఐసి కాలనీ సునంద నిలయంలో మంగళవారం ఆయన నిర్వహించిన విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజ్యాంగేతర శక్తిగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. దళిత మహిళను హోం మంత్రి చేశామని మాటల వరకే పరిమితం చేసి రాష్ట్రంలోని ప్రతి ఎస్పీ కార్యాలయాలకు లోకేష్ నోట్స్ ఫైల్స్ పంపుతున్నారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 20 నెలల్లోనే 2892 మహిళలు, చిన్నారులపై అత్యాచారాలు కేసులు పాటు వివిధ రకాల కేసులు నమోదు అయ్యాయని చెప్పారు. రాష్ట్రాన్ని డ్రగ్స్ కేంద్రాలుగా మార్చేసి విచ్చలవిడిగా మాదకద్రవ్యాలు విక్రయిస్తు యువత జీవితాన్ని నాశనం చేస్తున్నారని ఆరోపించారు. నారా లోకేష్ విద్యాశాఖ సమస్యలు పరిష్కరించడంలో విఫలమయ్యారు. తన కూతురిపై ఆకతాయిలు అల్లరి చేస్తే పోలీసులకు పిర్యాదు చేసిన చర్యలు తీసుకోలేదని, తన అనుచరులపై ఎస్పీ స్థాయి అధికారులు ఒత్తిడి తెచ్చి కేసులు నమోదు చేశారు. గత ప్రభుత్వంలో తనపై 30 అక్రమ కేసులు బనాయించారు. 20 నెలల అధికారంలోనే ఇప్పటికే నాపై 17 కేసులు నమోదు చేశారన్నారు. వైసిపి ప్రభుత్వం పెడితే అక్రమ కేసులు అన్న చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వంలో పెట్టుతున్న కేసుల ఏమిటని ప్రశ్నించారు.

రైతులతో గ్రామసభ

ప్రజాశక్తి- గుడిపల్లి: మండలం గుండ్ల సాగరం గ్రామపంచాయతీ పరిధిలో పికెఎం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఆధ్వర్యంలో ప్రతిపాదిత లేఔట్ నిర్మాణానికి సంబంధించి రైతులతో మంగళవారం గ్రామసభ నిర్వహించారు. ఈ గ్రామసభలో లేఔట్ ప్రణాళిక వివరాలు, భూముల వినియోగ విధానం, రైతులకు కలిగే ప్రయోజనాలు, పరిహారం అంశాలు, భవిష్యత్ మౌలిక సదుపాయాలపై సంబంధిత అధికారులు కలిసి రైతులకు పికెఎం ఉడా చైర్మన్ డాక్టర్ బి.ఆర్.సురేష్ బాబు వివరించారు. గ్రామ అభివృద్ధితో పాటు రైతులకు న్యాయం జరిగేవిధంగా లేఔట్ రూపకల్పన చేపడతామని తెలియజేశారు. ఏపీవో మధుసూదన్, మండల అధ్యక్షులు సుబ్బు, టీఎం బాబు, కుప్పం మున్సిపల్ చైర్మన్ సెల్వరాజ్, వేణుగోపాల్, సర్పంచ్ నాగరాజ్, షణ్ముగం, భాస్కర్, రాఘవ, బాలగంగాధర్, అమీర్ పాల్గొన్నారు.

మూడు పంచాయతీలకు ఈ ఆటోలు

ప్రజాశక్తి- కార్వేటినగరం: ఎంపి నిధులతో మంజూరైన ఈ ఆటోలు మూడు పంచాయతీలకు మంజూరు అయ్యాయని ఎంపీడీవో టీ చంద్రమౌళి తెలిపారు. మంగళవారం ఎంపీడీవో కార్యాలయం వద్ద మూడు ఈ ఆటోలను కోటర్వేడు, కేఎం పురం, కత్తెరపల్లి పంచాయతీలకు కేటాయించారు. ఎంపీడీవో మాట్లాడుతూ ఈ ఆటోలను చెత్త సేకరణ కోసం సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. డిప్యూటీ ఎంపీడీవో మధుసూదన్, టిడిపి మండల అధ్యక్షులు చెంగల్రాయల్ యాదవ్, ప్రధాన కార్యదర్శి వి.రాజా, ఎం.మురళీకృష్ణ రాజు, ప్రొద్దుటూరు రాజా పాల్గొన్నారు.

నేడు పెద్దిరెడ్డి సదుం మండల పర్యటన

ప్రజాశక్తి- సోమల: పుంగనూరు శాసనసభ్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి 24వ తేదీ బుధవారం సదుం మండలంలో ఆరు పంచాయతీలలో పర్యటించనున్నట్లు జడ్పిటిసి సోమశేఖరరెడ్డి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఎర్రాతివారిపల్లి, జోగివారిపల్లి, సదుం, రెడ్డివారిపల్లి, పాలమంద, ఊటుపల్లి పంచాయతీలలో పర్యటించనున్నారని తెలిపారు. ఎమ్మెల్యే పర్యటనలో మండలంలోని ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

రేపు సోమల మండలంలో..

ఈనెల 25వ తేదీ గురువారం సోమల మండలంలో పలు పంచాయతీలలో పుంగనూరు నియోజకవర్గ శాసనసభ్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పర్యటించనున్నట్లు మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గంగాధర్, జడ్పిటిసి అమాస కుసుమ కుమారి తెలియజేశారు. 81 చిన్న ఉప్పర పల్లెలో ఎమ్మెల్యే పర్యటన ప్రారంభమై అన్నెమ్మగారిపల్లి, పేటూరు, ఆవులపల్లి, నంజంపేట, పొదలకుంటపల్లి, ఎస్ నడింపల్లి, సోమల, ఇరికిపెంట, నెల్లిమంద, కందూరు, కామిరెడ్డివారిపల్లి పంచాయతీలలో పర్యటిస్తారని తెలిపారు. మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ప్రభాకర్, సర్పంచ్ వెంకటరమణ, మాజీ సర్పంచ్ శ్రీరాములు, ఎంపీటీసీ నాగభూషణం రెడ్డి, జిన్నా, ముబారక్, పుష్పావతి పాల్గొన్నారు.

IN THE COURT OF THE II ADDL. CIVIL JUDGE (JUNIOR DIVISION), CHITTOOR
O.S.No. 376 of 2024
State Bank of India, Gandhi Road Branch Rep., by its Branch Manager. .. Plaintiff
-versus-
HHema Ladies Tailor, rep. by its Prop., S.Hemalatha ...Defendant
SUIT SUMMONS TO DEFENDANT
To
HHema Ladies Tailor
Prop., S.Hemalatha w/o S.Kumar
D.No.14-355, New Kayani Kattu Street, Chittoor, Chittoor District.
Sir,
Please take notice that the plaintiff bank has filed the above suit against you for recovery of the amount. The said suit is posted to **29.12.2025** for your appearance. If you have got any objection you may appear on **29.12.2025 at 10.30 A.M.** either in person or through an Advocate and file your objections. If you fail to do so the matter will be decided ex-parte.
Sd/- M.SUBRAMANYAM REDDY
Advocate for Plaintiff
Place :Chittoor, Date:19.12.2025

IN THE COURT OF THE VI ADDL. CIVIL JUDGE (JUNIOR DIVISION), CHITTOOR
O.S.No. 1022 of 2023
Andhra Pradesh Grameena Bank, Gajulapalli Branch,(earlier Sapthagiri Grameena Bank)Rep., by its Regional Manager ....Plaintiff
-versus-
C.Rajesh and others ..Defendans
SUIT SUMMONS TO DEFENDANTS 3 AND 4
To
1. E.Charishma d/o late E.Suresh Babu.
2. E.Reshma d/o late E.Suresh Babu
Both are residing at Sarakallu village and post, Thavanampalli Mandal, Chittoor District.
Sir,
Please take notice that the plaintiff bank has filed the above suit against you and others for recovery of the amount. The said suit is posted to **06.01.2026** for your appearance.If you have got any objection you may appear on **06.01.2026 at 10.30 A.M.** either in person or through an Advocate and file your objections. If you fail to do so the matter will be decided ex-parte.
Sd/- M.SUBRAMANYAM REDDY
Advocate for Plaintiff
Place :Chittoor, Date:19.12.2025

IN THE COURT OF THE III ADDITIONAL JUNIOR CIVIL JUDGE, CHITTOOR
O.E.P.No. 155 of 2024
O.S.No. 631 of 2010
Between:
1. D.Munemma ...Decree Holders
2. D.R.Bala Bhaskar
And:
B.Chitti Babu & 4 others ...Judgment debtors
NOTICE TO THE 4TH JUDGMENT DEBTOR
To,
Smt.C.Bindhu, W/o.G.Suresh, aged about 36 years, Hindu, Housewife, residing at V.S.Agraharam village, Irala Post and Mandal, Chittoor District,A.P.
Madam,
Please take notice that the above petition in E.P.No.155 of 2024 filed by the D.Hr and the same is posted to **31-12-2025** for your notice. Please be present on the said date before the said court on **31-12-2025 at 10.30 A.M.** either in person or through an Advocate and to raise your objections if any,failing which the matter will be decided in your absence as ex-parte.
Hearing Date: 31-12-2025.
Sd/- V.LOKANADHA REDDY,
Advocate for Decree Holders